# 132

(I)

Total No. of Questions– **21**

Total No. of Printed Pages– **2** **Regd. No.**

**Part III**

**ZOOLOGY**

**Paper I**

**(Telugu Version)**

***Time : 3 Hours*** ***Max. Marks : 60***

గమనిక: ఈ క్రింద సూచనలను జాగ్రత్తగా చదవండి.

(*i*) **విభాగము-A** లోని అన్ని ప్రశ్నలకు, **విభాగము-B** లోని ఆరు ప్రశ్నలకు, **విభాగము-C** లోని రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానములు వ్రాయవలెను.

(*ii*) **విభాగము-A** లోని ప్రశ్నల సంఖ్య **1** నుండి **10** వరకు 'అతి స్వల్ప' సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానములు **5** పంక్తులకు పరిమితము ఒక్కొక్క ప్రశ్నకు **రెండు** మార్కులు. ఈ సమాధానములు ఒకేచోట వరుసక్రమంలో వ్రాయవలెను.

(*iii*) **విభాగము-B** లోని ప్రశ్నల సంఖ్య **11** నుండి **18** వరకు 'స్వల్ప' సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానములు **20** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

(*iv*) **విభాగము-C** లోని ప్రశ్నల సంఖ్య **19** నుండి **21** వరకు 'దీర్ఘ' సమాధాన ప్రశ్నలు. ప్రతి సమాధానము **60** పంక్తులకు పరిమితం. ఒక్కొక్క ప్రశ్నకు **ఎనిమిది** మార్కులు.

(*v*) **విభాగము-B** మరియు **విభాగము-C** లలోని ప్రశ్నలకు అవసరమైన చోట పటములు గీసి, భాగములు పేర్కొనవలెను.

## విభాగము-A **10×2=20**

**సూచన:** ఈ క్రింది అన్ని ప్రశ్నలకు **5** పంక్తులలో సమాధానములు వ్రాయండి.

**1.** బయోజెనిసిస్ అంటే ఏమిటి?

**2.** ఏకాక్ష విషమ ధృవ సౌష్ఠవం అంటే ఏమిటి? అది ఏ జంతువులలో ప్రధాన సౌష్ఠవంగా ఉంటుందో తెలపండి.

**3.** అంతస్స్రావక, బహిస్స్రావక గ్రంథుల తేడాలను ఉదాహరణలతో తెలపండి.

**4.** సెసమాయిడ్ ఎముక అంటే ఏమిటి? ఉదాహరణ తెలపండి.

**5.** మెటాజెనిసిస్ అంటే ఏమిటి? ఏ వర్గానికి చెందిన జంతువులు దీన్ని ప్రదర్శిస్తాయి?

**6.** సంపర్క కంటకాలు అంటే ఏమిటి? ఇవి ఏ చేపల సమూహంలో ఉంటాయి?

7. కణభం అడ్డుకోత పటం గీచి భాగములను గుర్తించండి.

8. ప్రోటర్, ఒపిస్టే మధ్య భేదాలను రాయండి.

9. పరాన్నజీవనాన్ని నిర్వచించి, వివరించండి.

10. (BOD) అంటే ఏమిటి?

## విభాగము-B 6×4=24

**సూచన:** ఈ క్రింది వానిలో ఏవైన **ఆరు** ప్రశ్నలకు **20** పంక్తులలో సమాధానములు వ్రాయుము.

11. 'అరిష్ఠ చతుష్టయం' అంటే ఏమిటి?

12. మూడు రకాల మృదులాస్థులను వివరించండి.

13. శతపాదులను, సహస్రపాదులతో సంక్షిప్తంగా పోల్చండి.

14. కార్డేటా నాలుగు ముఖ్య లక్షణాలు పేర్కొని ప్రతిదాని ముఖ్య విధిని తెలపండి.

15. యూగ్లీనాలో ఆయత ద్విధావిచ్ఛిత్తిని గురించి వర్ణించండి.

16. కౌమార దశను భేద్యమైనదశగా ఎందుకంటారు?

17. బొద్దింక నోటి భాగాలు పటాన్ని గీసి భాగాలను గుర్తించండి.

18. గ్రీష్మకాల స్తరీభవనం అంటే ఏమిటో వివరించండి.

## విభాగము-C 2×8=16

**సూచన:** ఈ క్రింది వానిలో ఏవైనా **రెండు** ప్రశ్నలకు సమాధానములను **60** పంక్తులతో వ్రాయుము.

19. ఏంటమీబాహిస్టోలైటికా నిర్మాణాన్ని, జీవిత చక్రాన్ని వివరించండి. పటం గీసి భాగాలను గుర్తించండి.

20. పెరిప్లానేటా రక్తప్రసరణ వ్యవస్థను వివరముగా వర్ణించి, చక్కని పటాన్ని గీసి భాగాలను గుర్తించండి.

21. జీవావరణ వ్యవస్థలో కనిపించే వివిధ ఆహార గొలుసులను వివరించండి.